# పత్రికా ప్రకటన

**తేది:28.09.2021**

ద్రావిడ విశ్వవిద్యాలయం ఎస్ఎఫ్ఐ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వర్సిటీ మెయిన్ గేటు వద్ద ముఖ్య అతిథిగా విచ్చేసిన వైస్-ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ... స్వాతంత్ర్య పోరాటంలో ఓ పక్క గాంధీ శాంతియుతంగా పోరాటం చేస్తుంటే.. మరో పక్క సుభాష్‌చంద్రబోస్ ఒక సైన్యాన్ని తయారు చేస్తుంటే.. ఇదే క్రమంలో భగత్‌సింగ్ తన యొక్క నిరసనను తన భయంకరమైనటువంటి ఆ దు:ఖాన్ని పార్లమెంటుపైనే బాంబులు విసరడం అనేది ప్రాణాలకు తెగించడమే అన్నారు. భగత్‌సింగ్ చాలా ఆనందంగా ఉరికంభాన్ని ముద్దాడినటువంటి ధీరోదాత్తుడు, మహాసాహసి, ఒక నిప్పుకనికలాంటి వాడని అన్నారు. అలాంటి మహానుభావుడిని తలచుకోవడం, రెండు నిముషాలు మౌనం పాటించడం, పూలమాలలు వేయడం వలన ఏమీ ఒనకూడదని అన్నారు. ఎవరైనా పెద్ద పెద్ద హిస్టోరియన్స్‌ని పిలిపించి మనకు తెలియని చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చరిత్ర అంటే గతం కాదని.. వర్తమానం కూడా చరిత్రేనని, భవిష్యత్తుకు కూడా చరిత్ర ఉంటుందని అన్నారు. అదేవిధంగా గుర్రం జాషువా కులవివక్ష గురించి ఆయన రచించిన గ్రంథాల గురించి విద్యార్థులకు వివరించారు. ప్రపంచంలో జరిగే ప్రతి విషయాన్ని తెలుసుకునేందుకు విద్యార్థుల వద్దనున్న స్మార్ట్‌ఫోన్లను వినియోగించుకోవాలని సూచించారు. ఫోన్లతో పాటు వీలైనన్ని గ్రంథాలు చదవడం, నవలలు చదవడం, సాహిత్యంపై పట్టు సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. చదవడం కూడా చాలా శ్రద్ధగా, దీక్షగా, క్రమశిక్షణగా చదివితే ఎంతటి లక్ష్యాన్ని అయినా చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు, వర్సిటీ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు పాల్గొన్నారు.

**– డా.పి.మురళీకృష్ణారెడ్డి, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**


SFI
SFI


SFI


SFI


SFI


SFI


SFI